తెలంగాణ పోరు కెరటం

విశ్వ జంపాల

ఉద్యమ ప్రస్థానం

దొరల దోపిడీ గడీలమధ్య పురుడు పోసుకున్న ఉద్యమ కెరటం. మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి ప్రతినిధులైన కాళోజీ, జయశంకర్, జనార్దన్ల వారసత్వం పుణికిపుచ్చుకున్న నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు. నవ సమాజ నిర్మాణమే ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న పోరాట వీరుడు విశ్వ జంపాల. న్యాయవాదిగా, రచయితగా, ఉద్యమకారుడిగా ఆయన జీవితం ఆద్యంతం ఆసక్తికరం. తన ఐదవ ఏటనే పలుకు రాయితో దొరలపై తిరగబడి ప్రతిఘటనోద్యమానికి పునాదులేసుకున్నమార్గదర్శి. పగలు రాత్రులను కష్టసుఖాలను ఒకే దృష్టితో చూడగలిగిన అనుభవశాలి. విడమరచి చెప్పడం, విప్పిచెప్పడం, వినకుంటే ఉప్పెనై ఉద్యమించడం ఆయన సహజ నైజం. మంచి కోసం, మార్పుకోసం శత్రువుని సైతం స్వాగతించగల గుండె నిబ్బరుడు. విశ్వ కలం విప్లవ జ్వాలలే కాదు చిగురించే పూలవనం కూడా వీరత్వమే కాదు వెనుదిరగని ధీరత్వం కూడా ఆయన సొంతం.పాఠశాల దశలోనే పోరాటాల బాటపట్టిన జంపాల విశ్వ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF) విద్యార్థి నాయకుడిగా, ఆతర్వాత అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) యువజన నాయకుడిగా ఎదిగారు. విద్యాసంస్థల్లో జరుగుతున్న అన్యాయాలపై, ర్యాగింగ్ రక్కసిపై పోరాడుతూనే, ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి, ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తారు. సిపిఐ పార్టీ జనసేవాదళ్ కార్యకర్తగా కర్ర సాములో కఠోరమైన శిక్షణ పొందారు. విద్యార్థి, యువజన నాయకుడిగా, విశాలాంధ్ర విలేకరిగా పనిచేస్తూ ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అనేక పోరాటాలను నిర్వహించారు. గార్ల మండల వ్యవసాయ కార్మికుల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేసి అధ్యయన పత్రాన్నిరచన జర్నలిజం కళాశాలలో సమర్పించారు. 1999లో జరిగిన 13వ, లోక్ సభ సాధారణ ఎన్నికల్లో వామపక్ష కమ్యూనిస్ట్ పార్టీలు మొదటిసారి కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకోవడాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీని వదిలి తెలంగాణ ఉద్యమంపై దృష్టి సారించారు. దగాపడ్డ తెలంగాణ చరిత్రను విశ్వ అధ్యయనం చేయడం ప్రారంభించారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్, తెలంగాణ ఐక్యవేదిక, తెలంగాణ మేధావుల ఫోరమ్ కార్యక్రమాలను, ప్రచురణలు నిశితంగా పరిశీలించసాగారు, ఆక్రమంలోనే కాకతీయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రావు తో పరిచయం ఏర్పడింది. ఆతర్వాత తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్, ప్రజాకవి కాళోజీ నారాయణ రావు, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ సీహెచ్ దినేష్ కుమార్లతో ఏర్పడిన సాన్నిహిత్యం ద్వారా విశ్వలో తెలంగాణ ఉద్యమ బీజాలు బలంగా నాటుకున్నాయి. 2001లో లా కామన్ ఎంట్రన్స్ టెస్టులో జంపాల విశ్వ రాష్ట్ర స్థాయిలో 144వ ర్యాంక్ సాధించి కాకతీయ యూనివర్సిటీ లో "లా" విద్యార్థిగా ప్రవేశం పొంది వరంగల్ గడ్డమీద అడుగు పెట్టిన జంపాల విశ్వకు కాకతీయ విశ్వ విద్యాలయ ఏకశిలాద్వారాలు తెలంగాణా ఉద్యమ స్వాగతం పలికాయి.పేరుకే కమ్యూనిస్టు జిల్లాగావున్న ఖమ్మం జిల్లాలో అగ్రకుల ఆంధ్రా పెత్తందార్ల ఆధిపత్యం అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది. ఖమ్మం జిల్లాలో తెలంగాణ పేరుచెప్పడానికే భయపడుతున్న రోజులవి. తెలంగాణ పదాన్ని ఉచ్చరిస్తే నక్సలైట్ గా ముద్ర వేసి పోలీస్ నిఘా పెంచేవారు. ఎవరైనా తెలంగాణా గురించి మాట్లాడితే రాజకీయ నాయకులుగా చలామనవుతున్న అగ్రకుల ఆంధ్రా పెత్తందార్లు జీర్ణించుకునేవారు కాదు. తెలంగాణా వాదులను సంఘ విద్రోహక శక్తులుగా, సమస్యాత్మక వ్యక్తులుగా చిత్రీకరించి అనేక ఇబ్బందులకు గురిచేసేవారు. నక్సలైట్ పార్టీగా వున్న సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ, సిపిఎం పార్టీలు తెలంగాణా ఉద్యమాన్ని బలంగా వ్యతిరేకిస్తుండేవి. సరిగ్గా అదేసమయంలో ఎట్టైనా సరే ఖమ్మం జిల్లాలో తెలంగాణ మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని సన్నిహితులతో, మిత్రులతో చర్చించిన జంపాల విశ్వ తెలంగాణ పోరాట జండాను భుజానికెత్తుకొని అత్యంత దృఢ సంకల్పంతో అడుగు ముందుకేశాడు.మార్చి 12వ తారీఖు 2001 సంవత్సరంలో ఖమ్మం జిల్లా గార్ల మండల కేంద్రంలో తెలంగాణ స్టడీ ఫోరమ్ పేరుతో తెలంగాణ అవగాహన సదస్సును విశ్వ ఏర్పాటుచేశాడు. ఈ సదస్సులో ప్రధాన వ్యక్తగా ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రావు, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ సీహెచ్ దినేష్ కుమార్, తెలంగాణ జనసభ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ గంగాధర్ లు పాల్గొని ప్రసంగించారు, నిజామాబాద్ జిల్లా కళాకారులు తెలంగాణ ఆట పాటలతో ప్రజలను ఉర్రుతలూగించారు. పోలీసులు, రాజకీయ నాయకులు అనేక అవాంతరాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ, అవేవి లెక్కచేయకుండా పెద్దఎత్తున ప్రజలను సమీకరించిన విశ్వ ఈ సభను విజయవంతంగా నడిపించాడు.అనంతరం ఖమ్మం జిల్లాలో తెలంగాణ స్టడీ ఫోరమ్ ఏర్పాటు చేసి, ఆసంఘానికి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా వుంటూ 2004 వరకు తెలంగాణ ఉద్యమంతో పాటు సామాజిక ఉద్యమాలను ఉధృతంగా నడిపించాడు. మరోపక్క ఏప్రిల్ 27, 2001 సంవత్సరంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఎదుగుదలకు కావలసిన కార్యాకర్తలను, కార్యక్రమాలను రూపొందించి వాళ్ళ వెన్నంటే వుండి పార్టీకి, తెలంగాణా ఉద్యమానికి ఊపునిచ్చాడు. అనేక మంది మిత్రులు తెలంగాణ స్టడీ ఫోరమ్ రద్దు చేసి తెరాసాలో చేరితే తెలంగాణా ఉద్యమాన్ని ఖమ్మం జిల్లాలో మరింత బలంగా ముందుకు తీసుకపోవచ్చని కోరినప్పుడు నిర్మోహమాటంగా తోసిపుచ్చేవాడు. దానికి బలమైన కారణం కూడా ఉంది. తెరాసా అధినేత కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలు, అంతర్గత కుట్రపూరిత విధానాల మూలంగా విశ్వకు అత్యంత ఆప్తుడు, తనకు ఉద్యమ గురువుగా భావించే ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రావు మానసిక ఆవేదనకు గురై గుండె పోటుతో మరణించాడన్న నిజాన్ని అతి దగ్గరగా చుసిన విశ్వ తెరసాలో చేరడానికి ఏనాడు ఇష్టపడలేదు.2004లో తెలంగాణ స్టడీ ఫోరమ్ రద్దుచేసి చార్య జయశంకర్ ఆలోచలతో ప్రొఫెసర్ ఎం. కోదండ రామ్ అధ్యక్షతన ఏర్పడిన తెలంగాణ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక సభ్యుడిగా చేరారు.అవినీతి, అక్రమార్కులకు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాధికారులకు ముచ్చెమటలు పట్టిస్తూ, అవినీతి అక్రమాలపై, అధికారుల నిర్లక్ష్యంపై నిత్యం పోరాడుతూ పేద ప్రజలకు కొండంత అండగా నిలిచేవారు. సామాన్య జనానికి ఆప్తుడుగా వుండేవారు. మే 27, 2005 న ఎస్ బి ఎచ్ గార్ల బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్య వైఖరిపై జంపాల విశ్వ తీవ్రంగా మండిపడుతూ అయ్యా! బ్యాంక్ మేనేజర్ గారు ఇంకెంత కాలం మా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం. ఇక చాలించండి మీ కపట నాటకం రాజుకుంటుంది రాజీవ్ యువశక్తి పథకం అంటూ అప్పటి బ్యాంక్ మేనేజర్ పై వ్యంగ కవితా రచనతో కరపత్ర దాడి చేసి ఖమ్మం జిల్లాలో సంచలనం సృష్టించారు.జులై 10, 2005న ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆవిర్భావ సదసదస్సు ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షులుగా జంపాల విశ్వ ఎన్నికైనారు. ఈ సదస్సులో కేంద్ర జలవనరుల శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఆర్ విద్యాసాగర్ రావు, ప్రొఫెసర్ ఎం. కోదండరాం. ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ నందిని సిద్దారెడ్డి , ప్రొఫెసర్ సి ఎచ్ దినేష్ కుమార్, సి. విఠల్, మల్లేపల్లి లక్ష్మయ్య లు ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగిశీచారు. ది.23. 11. 2005 కొత్తగూడెం లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనుకూల - పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక మేధావుల సదస్సును తెలంగాణ విద్యావంతుల వేదిక, ఐక్య వేదికల ఆధ్వర్యంలో జంపాల విశ్వ మల్లెల రామనాథంతో కలసి విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో కేంద్ర జలవనరుల శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఆర్ విద్యాసాగర్ రావు, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ప్రొఫెసర్ ఎం. కోదండరాం. ఆదివాసీ నాయకులు సోంది వీరయ్య లు ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగిచారు.తెంగాణ విద్యావంతుల వేదిక 1వ, మహా సభ జులై 10, 2005న ఖమ్మంలో, 2వ, మహా సభ ఏప్రిల్, 25, 2008న ఖమ్మంలో, 3వ, మహా సభ సెప్టెంబర్ 15, 2010న ఇల్లందులో 4వ, మహా సభ డిసెంబర్ 15, 2012న కొత్తగూడెంలో, 5వ, మహా సభ డిసెంబర్ 14, 2014న ఖమ్మంలో, 6వ, మహా సభ డిసెంబర్ మే 19, 2017న ఖమ్మంలోజంపాల విశ్వ నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించి తెలంగాణ విద్యావంతులు వేదిక నిర్మాణాన్ని, తెలంగాణ పోరాట పంథాను, ఉద్యమ కార్యాచరణను రూపొందించి అమలు చేయడం ద్వారా ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేశారు. తెంగాణ విద్యావంతుల వేదిక 3వ, రాష్ట్ర మహాసభలను 13.11.2010లో ఖమ్మం జిల్లాకేంద్రాలో విజయవంతంగా నిర్వహించిన జంపాల విశ్వ తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా పాత్రను మరింత పెంచాడు.2006 లో ప్రజా యద్ద నౌక

గద్దరన్న ఏర్పాటు చేసిన తెలంగాణా ఐక్య కార్యాచరణ కమిటీ (తెలంగాణా ఐకాక) నిర్మాణంలో కీలక పాత్రను పోషించాడు. ఖమ్మంలో తెలంగాణా ఐకాక ఆధ్వర్యంలో, భద్రాచలంలో తెరాసా ఆధ్వర్యంలో జరిగిన పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక బహిరంగ సభల విజయవంతానికి విశేష కృషి చేశాడు.పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ మార్చి9, 2007న ఖమ్మం జడ్పీ సెంటర్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు నిండు వేసవి మండుటెండలో మిట్టమధ్యాహ్నం కాళ్లు, చేతులు, మూతిని నల్లగుడ్డలతో బంధించుకొని జంపాల విశ్వ తన సహచరుడు కట్టబోన మల్లేష్ తో కలసి వంద మీటర్ల దూరం నడి రోడ్డుపై పొర్లుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఉద్యమ వేడిని రాజేశాడు. ఖమ్మం జిల్లాలోని పోస్టల్ శాఖ ఉన్నత ఉద్యోగాలను 2007లో దొంగ చాటుగా కోస్తాంధ్రకు తరలించినప్పుడు నెల రోజులపాటు పెద్ద ఎత్తున నిరంతర ఉద్యమాన్ని చేపట్టి వాటిని తిరిగి ఖమ్మం జిల్లాకు రప్పించి విజయ ఢంకా మోగించాడు. ఖమ్మ జిల్లా కోర్టులో న్యాయ వాదిగా పనిచేస్తూ విశ్వ చేస్తున్న తెలంగాణ ప్రజా పోరాటాలు అనేక మంది న్యాయవాదులలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయి. 2007-08 సంవత్సరం నాటికి ఖమ్మం జిల్లా కోర్టులో తెలంగాణ పేరుతో మీడియా ముందుకు రావడానికే వెనుక ముందు ఆలోచించి సంకోచిస్తున్న సందర్భం వుండేది. మొదట జంపాల విశ్వ, మేకల సుగుణారావు, రవీందర్ స్వామీ, రూపురెడ్డి రవీంద్రెడ్డి, గూడవల్లి శేషగిరిరావులతో మొదలైన న్యాయవాదుల తెలంగాణ ఉద్యమం ఆతర్వాత కాలంలో ఏర్పడిన న్యాయవాద జేఏసీతో ఉధృతమైంది. అందెశ్రీ రాసిన జయ జయయే తెలంగాణ పాటతో నిరంతర తెలంగాణ ఉద్యమంగా కొనసాగింది. న్యాయ వాదుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణా ఉద్యమంలో విశ్వ చురుకైన పాత్ర పోషించారు.2008 లో తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజాయుద్ద నౌక గద్దరన్న నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక శాంతి యాత్రకు ఇల్లందు నుండి మహబూబాబాద్ వరకు నాయకత్వం వహించి విజయవంతంగా నిర్వహించి తెలంగాణ సాంస్కృతిక చైతన్యంతో తెలంగాణ రాష్ట్ర ఆవశ్యతను చాటిచెప్పారు. జనవరి 27, 2008 న ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ను ముఖ్యతిదిగా ఆహ్వానించి ఖమ్మ జిల్లా కలెక్టరేట్ ముందు రెండవ ఎస్సార్సీ లేకుండానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జంపాల విశ్వ ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహించి విజయవంతం చేశారు. 2009లో తెలంగాణ జెఏసి ఏర్పడడానికి ముందే గార్ల మండల కేంద్రంలో తెలంగాణ పౌర కమిటీని ఏర్పాటు చేసి, రూపన్ శంకర్ ను అధ్యక్షుడిగా నియమించి తెలంగాణ ఉద్యమంలో మెజార్టీ పార్టీలను, సంఘాలను బాగస్వామ్యం చేశాడు.2009లో ఖమ్మం ఓజూ సెంటర్ నుండి మయూరి సెంటర్ వరకు తన సహచరులతో కలసి ఒక కిలోమీటర్ దూరం మోకాళ్లపై నడుస్తూ తెలంగాణ వైపు ప్రజలను ఆలోచింపజేస్తూ సీమాంధ్ర పాలకులను ప్రశ్నించాడు. డిశంబర్ 2, 2010 న తెలంగాణలో రాజకీయ పార్టీల వైఖరిని నిరసిస్తూ వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ ప్రధాన వక్తగా ఆహ్వానించి ఖమ్మంలో తెలంగాణ విద్యావంతుల సదస్సు నిర్వహించి తెలంగాణా పట్ల రాజకీయ పార్టీల వైఖరిని ఎండగట్టారు. ఖమ్మంలో కవులు కళాకారులతో ఫిబ్రవరి 15,16, 2011 లో తెలంగాణ కవులు కళాకారుల శిక్షణా తరగతులు నిర్వహించి కోమిరే వెంకన్న(సాకీ), పమ్మి రవి ప్రాధాన బాధ్యులుగా తెలంగాణ కవుల కళాకారుల జేఏసీ ని ఏర్పాటు చేసి ఖమ్మంలో భారీ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించిన విశ్వ తెలంగాణ సాంస్కృతిక సంఘటిత శక్తిని వెల్లడించారు.2011లో ఖమ్మం జిల్లాలోని కవులు కళాకారులతో తెలంగాణ విద్యావంతుల వేదిక సాంస్కృతిక దళాన్ని ఏర్పాటు చేసి పోలిసు నిర్బంధాన్ని ఛేదిస్తూ జిల్లావ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలను విజయవంతంగా నిర్వయిహించాడు. ఈ సాంస్కృతిక దళానికి తాటి వెంకన్న, భూక్యా సత్యనారాయణలను అధ్యక్ష కార్యదర్శులుగా నియమించాడు. సెప్టెంబర్ 13, 2011 న జరిగిన తెలంగాణ సకలజనుల సమ్మెను తెలంగాణ ప్రజల సామూహిక సమరంగా నడిపించాలని, వివిధ కులవృత్తుల ప్రజలు తమ పనిముట్లను ప్రచారాయుధాలుగా మలుచుకోవాలని, సీమాంధ్ర ఆధిపత్య పాలకుల మరియు వారికి ఊడిగం చేస్తూ తెలంగాణ ప్రజలకు నమ్మక ద్రోహం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్, తెలుగుదేశం నాయకుల, ప్రజాప్రతినిధుల మెడలు వంచి తెలంగాణ సాధించుకోవాలని పెద్దఎత్తున కరపత్రాలను ముద్రించి ప్రచారం చేస్తూ తెలంగాణ సకల జనులను, సబ్బండ వర్ణాలను చైతన్యం చేస్తూ తెలంగాణ సకలజనుల సమ్మెకు సన్నద్ధం చేసి విజయవంతానికి కృషి చేశారు. డిసెంబర్ 29, 2011 గార్ల మండల కేంద్రంలో పూర్తి కాంక్రీటుతో 26 అడుగుల తెలంగాణ అమర వీరుల స్మారక స్తూపం సహచరులు, ప్రజల సహకారంతో నిర్మించి, భారీ బహిరంగ సభలో ప్రజలకు అంకితం చేశాడు. సిపిఐ శాసన సభ పక్ష నాయకుడు గుండా మల్లేష్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల రవీందర్ లు ఈసభలో పాల్గొన్నారు. ఈ నిర్మాణాన్ని చూసి ఓర్వలేని, జీర్ణించుకోలేని స్వార్ధ రాజకీయ శక్తుల కుట్రలను, కుయుక్తులను, అవాంతరాలను చాకచక్యంగా తిప్పికొట్టి ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ అమర వీరుల స్మారక స్తూపంపై స్వచ్ఛమైన తెలంగాణ జెండాను ఆవిష్కరించాడు.పోలీస్ నిర్బంధాన్ని ఛేదిస్తూ తెలంగాణ మిలియన్ మార్చ్ జయప్రదం కోసం సెప్టెంబర్ 26, 2012 న మానుకోట నుండి గార్ల వరకు తన సహచరులతో కలసి 24 కిలోమీటర్లు "మానుకోట స్ఫూర్తి పాదయాత్ర" నిర్వహించి ప్రజలను మిలియన్ మార్చ్ కు సన్నద్ధం చేశాడు. సమైక్యాంధ్ర వలసవాది వై.ఎస్ జగన్ ను తిప్పికొట్టిన మానుకోట కంకర్ రాళ్లను గార్ల లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద ప్రతిష్టించాడు. పోరాటాలకు మారుపేరుగా నిలిచిన మానుకోట - పోరాటాల పురిటి గడ్డ గార్ల ప్రాంతాల నడుమ తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని అనుసంధానించాడు. అక్టోబర్ 2012 లో జంపాల విశ్వ, మెంతెన సంజీవరావుల నాయకత్వంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పదివేల మందిని సమీకరించి టేకులపల్లిలో విమలక్కను ముఖ్యఅతిధిగా ఆహ్వానించి బహుజన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించి సామాజిక తెలంగాణ అవసరాన్ని నొక్కి చెప్పారు.పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక సభగా తెలంగాణవిద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా 4వ మహాసభలను ది. డిశంబర్ 15, 2012 న కొత్తగూడెంలో బారి సభలను విశ్వ విజయవంతంగా నిర్వహించారు. ఆదివాసులను జలసమాధి చేస్తూ, ఉత్తర తెలంగాణను ఎడారిగా మార్చేందుకు సీమాంధ్ర పాలకవర్గాల కుట్రపూరిత మానవ ప్రేరేపిత విధ్వంస చర్యగా పోలవరం ప్రాజెక్టును విశ్వ తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకించారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అణగతొక్కాలన్న కుట్రపూరిత ఉద్ధేశంతో సీమాంధ్ర పాలకులు 2012 డిశంబర్ 27,28,29 తేదీలలో తిరుపతిలో నిర్వహిస్తున్న 4వ, ప్రపంచ తెలుగు మహాసభలను నిరసిస్తూ ఖమ్మం జిల్లాలో కవులు కళాకారులు మేధావులతో పోటీ సభలు నిర్వహించి "తెలుగు భాషకు మాతృక తెలంగాణ" తెలంగాణకు వ్యతిరేకమైన ప్రపంచ నకిలీ తెలుగు మహాసభలను బహిష్కరిద్దాం. తెలంగాణ బాషా -సాంస్కృతులను కాపాడుకుందాం అంటూ కరపత్రాలను ముద్రించి విస్తృత ప్రచారం చేస్తూ తెలుగు భాషపేరిట సీమాంధ్ర పాలకుల కుట్రలను కుతంత్రాలను ఎండగట్టారు. అక్రమ ఖనిజ తవ్వకాలకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లాలో అనేక ఉద్యమాలను రూపొందించాడు బయ్యారం ఉక్కుగనుల అక్రమ తవ్వకాలను నిర్భయంగా వెల్లడించిన ధర్యవంతుడు. " సీమాంధ్రుల ఉక్కు కుట్ర " పేరుతో బయ్యారం ఉక్కుగనుల అక్రమ తవ్వకాలను వ్యతిరేకిస్తూ మొట్ట మొదటిసారిగ నమస్తే తెలంగాణ దినపత్రికలో మే17, 2013న వ్యాసం రాసి తెంగాణ ఉద్యమానికి ఓ ఆయుధాన్ని అందించాడు. విశ్వ ఆధ్వర్యంలో 2008-09 మరియు 2013 సంవత్సరాలలో తెలంగాణ విద్యావంతుల వేదిక అప్పటి రాష్ట్ర అధ్యక్షులు ప్రొపెసర్ కోదండ రామ్, ప్రజా యుద్ధనౌక గద్దర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి తదితర ప్రముఖులను ఆహ్వానించి బయ్యారం ఉక్కు గనుల అక్రమ తవ్వకాలను, గార్ల బైరటీస్ గనుల అక్రమ తవ్వకాలను సందర్శించి బయ్యారం ఉక్కు ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. ఆతర్వాత జరిగిన ప్రజా ఉద్యమానికి తలొగ్గి సమైక్యాంధ్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కుగనుల అక్రమ తవ్వకాలను నిషేధించింది. బయ్యారం ఉక్కు ఆధారంగా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కుటింబీకులు బయ్యారానికి అనుకోని వున్న గుండ్రాతిమడుగు ప్రాంతంలో రక్షణ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఉద్యమించాడు, అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి దొడ్డిదారిన బయ్యారం ఉక్కు గనులను విశాఖ స్టీల్ ఫాక్టరీకి శాశ్వతంగా కట్టబెడుతూ తీసుకున్న నిరయాన్ని విశ్వ తీవ్రంగా వ్యతిరేకిస్తూ వ్యాసాలు రాస్తూ ఉద్యమించాడు. ఇల్లందు మండలం మామిడిగుండాల ప్రాంతంలో ఆదివాసీ భూములలో నిర్వహిస్తున్న అక్రమ లాటరైట్ గనుల తవ్వకాలను, లీజులను వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 24, 2013న విశ్వ తన సాహచరులతో ఆప్రాంతాన్ని సందర్శించి ఖమ్మం జిల్లాలో "లాటరైట్ కుట్రలు" పేరుతో చర్చపత్రికలో, తిరుగుబాటు పత్రికలో వ్యాసాలు రాస్తూ ఆదివాసీ ప్రజలను, పార్టీలను ఐక్యం చేస్తూ ఉద్యమించి వాటిని నిలుపుదల చేశాడు.భారత దేశం నా మాతృభూమి అంటూ పాడుకునే " భారత జాతీయ ప్రతిజ్ఞ " చరిత్ర పొరలను తవ్వితీసి డిశంబర్ 1, 2014 న ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావుకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, అయన పేరును అన్ని బాషలలో, అన్ని రాష్ట్రాల్లో అన్ని పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞ ప్రక్కన ముద్రించాలని కోరుతూ భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి, ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇ. ఎస్ .ఎల్ నరసింహన్ కి, తెలంగాణ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ కు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హోదాలో విశ్వ సమగ్ర నివేదికను అందించారు. దీనికి స్పందించిన కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు 2015-16 విద్యా సంవత్సరం నుండి కేంద్ర - రాష్ట్ర స్థాయిల్లో అన్ని బాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో జాతీయ ప్రజ్ఞతో పాటు రచయత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.ది. 17. 05. 2015న ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల కేంద్రంలో ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటులో విద్యావంతుల భాద్యతను పెంచేందుకు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జంపాల విశ్వ, మేకల సుగుణారావుతో కలసి విజయవంతంగా నిర్వహించారు. ప్రొఫెసర్ ఎం. కోదండ రామ్, గురిజాల రవీందర్ రావులు ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు.జూన్1, 2015న తెలంగాణ లిబర్టీ పత్రికలో "ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రిని విస్మరించిన పాలకులు" పేరుతో, ఆగస్టు 13, 2016న నమస్తే తెలంగాణ దిన పత్రికలో "ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి " పేరుతో వ్యాసాలు రచించిన విశ్వ సీమాంధ్ర పాలకవర్గాల కుట్రలను బట్టబయలు చేశారు. జాతీయ విద్యా పరిశోధన - శిక్షణా మండలి (NCERT) న్యూఢిల్లీ నుండి సమాచార హక్కుచట్టం 2005 ద్వారా ది. 8 ఏప్రిల్ 2016న ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు అని లిఖిత పూర్వక సమాధానాన్ని విశ్వ రాబట్టాడు. ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ప్రచారం చేస్తూ సభలు సమావేశాలు జరుపుతూ వ్యాసాలూ రాస్తూ ఉద్యమించి పాఠ్య పుస్తకాలలో " ప్రతిజ్ఞ " రచయత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించే వరకు పోరాడి విజయం సాధించిన విశ్వ సదా అభినందనీయుడు.స్థానిక సమస్యలను తెలంగాణా ఉద్యమంతో ముడిపెట్టి స్థానికులను తెలంగాణ ఉద్యమంలోనికి ఆకర్షించి తెలంగాణా ఉద్యమ ఉధృతిని పెంచేవాడు. వరంగల్ -ఖమ్మం జిల్లా ఉమ్మడి సరిహద్దు లో నిర్మాణానికి నోచుకోక నాలుగు దశాబ్దాలుగా పెండింగ్ లో వున్న మున్నేరు ప్రాజెక్టు సాధన కోసం "మున్నేరు ప్రాజెక్ ఐక్య జల సంఘటన " పేరు తో 2015లో లఘు చిత్రాన్ని నిర్మించిన జంపాల విశ్వ మున్నేరు పరివాహక ప్రాంతంలో సభలు సమావేశాలతో ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు చేపట్టారు.ఖమ్మాజిల్లా తెలంగాణ జేఏసీ నిర్మాణంలో సైతం కీలక భూమిక పోషించాడు. జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ మార్చ్, మిలియన్ మార్చ్ (సాగరహారం), సకలజనుల సమ్మె తో పాటు అన్ని ధర్నాలు, రాస్తారోఖోలు, ర్యాలీలలో విశ్వ తన సహచరులతో పూర్తి భాగాస్వామ్యమైనాడు. జిల్లా జేఏసీ లో కొనసాగిన స్వార్ధ రాజకీయాలకు సవాలుగా నిలిచి తెలంగాణ సాధనలో అకుంఠిత దీక్షతో పోరాడిన ప్రజా ఉద్యమకారుడు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ఎగురవేసి ఖమ్మం జిల్లాలో నిలువెత్తు నిరసన గళమయ్యాడు. విశ్వ ఉద్యమకాలం రోజువారీ అరెస్టులతోనే ముగిసేది. పోలీసుల అక్రమ నిర్బంధాలను, అరెస్టులను నిరసిస్తూ పోలీస్ ఠాణాలోనే దీక్షలు చేపట్టి పోలీసులను సైతం హడలెత్తించేవాడు. ఊపిరి సలపని ఉద్యమాలతో పోలీసులకు ముచ్చెమటలు పట్టించేవాడు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా తన సహచరులతో గార్ల పోలీస్ స్టేషన్లో ఆమరణ నిరాహార దీక్షను నాలుగు రోజులు కొనసాగించాడు. నిత్యా ఉద్యమాలతో వరస అరెస్టులతో పోలీసులకు కొరకరాని కొయ్యగా మారాడు. విశ్వను అరెస్టు చేయడం పెద్దతలనొప్పిగా భావించిన పోలీసులు కొన్ని సందర్భాలలో అరెస్టులను మానుకోనేవారు. ఉద్యమ వ్యూహ రచనతో నిరంతర కార్యదక్షుడైన విశ్వకు అనేక మంది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, యువజనులు, విద్యార్థులు అత్యంత ఆదరాభిమానాలు చూపడం విశేషం. పాఠశాలలు, కళాశాలలు కేంద్రంగా అనేక సభలు సమావేశాలు నిర్వహించి ఖమ్మం జిల్లాలో తెలంగాణ విద్యార్థి ఉద్యామానికి ఊపిరి పోశాడు. తెలంగాణా ఉద్యమకారుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ అనేక నిరసన కార్యక్రమాలను విజవంతంగా నడిపించాడు. తెలంగాణా వ్యతిరేక ప్రజాప్రతినిధులను, పార్టీలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టే అనేక వ్యూహాత్మక కార్యక్రమాలను రూపొందించి విజవంతంగా అమలు పరిచాడు. సిద్ధాంత రాద్ధాంతంతో విర్ర వీగుతున్న తెలంగాణ వ్యతిరేక పార్టీలను ఎండ గట్టాడు.కాళోజీ, దాశరధి, జయశంకర్, జనార్దన్ల పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ తన అనుభవాలను, ఆలోచనలకు జోడించి రచన వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నాడు. పాలకులను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ అద్భుతమైన రచనలను చేయడం, వ్యాసాలు రాయడం ఆయనలోని సైద్ధాంతిక పోరాట పటిమను రుజువు చేస్తుంటాయి. జంపాల విశ్వ చేస్తున్న నిరంతర ప్రజా పోరాటంలో కలము, గళము ఆయన చేపట్టిన అత్యంత శక్తివంతమైన ప్రధానాయుధాలు. విశ్వ గళం విప్పిన, కలం పట్టిన అది రాళ్ళ వర్షమై కురుస్తుంది. భావ సంఘర్షణై



వర్ధిల్లుతుంది. పాలు పవిత్రమెలా? మాంసం మాలినమేలా? రాతికి రాజసమేలా? మనిషిమనిషికి అంతరమెలా? అంటూ సామాజిక వివక్షతపై విరుచుకు పడుతుంది. చారిత్రిక ఆనవాళ్లను తడుముకుంటూ ఆధిపత్య దోపిడీ కుల పాలకవర్గ కుట్రలను బట్టబయలు చేస్తుంది. ప్రజా ద్రోహులను నడిబజార్లో దోషిగా నిలబెడుతుంది. సమాజ హితవు కోరి సమరానికి సయ్ అంటూ సాగుతుంది. రేపటి ఉషోదయాన్నికళ్ళముందుకు రప్పిస్తుంది. తన రచనలతో, వాక్చాతుర్యంతో ఉద్యోగులను విద్యార్థులను యువతను ఆకర్షించి ఉద్యమం వైపు నడిపించాడు. ఊరూరా ఉద్యమ కమిటీలను నిర్మించాడు. తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలు రాష్ట్రంలో ఎక్కడ జరిగినా తన సహచరులతో హాజరై నూతన ఉతేజాన్ని నింపుకునేవాడు. విశ్వపైన, విద్యావంతుల వేదికపైన ఖమ్మం జిల్లాలో ఆనాడు కొనసాగుతున్న పోలీస్ నిర్బంధ నిఘానీడను అత్యంత చాకచక్యంగా తిప్పికొడుతూ నిరంతరం తెలంగాణ ఉద్యమ కార్యాచరణను అమలు పరిచాడు. సమైక్య వాదులకు సవాలుగా నిలిచి కోత్తపల్లి జయశంకర్, బియ్యాల జనార్దన్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ఎం. కోదండ రామ్, ప్రొఫెసర్ హరగోపాల్ గద్దర్, విమలక్క, ఆర్ .విద్యాసాగర్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, మల్లేపల్లి లక్ష్మయ్య, కే. శ్రీనివాస్, నందిని సిద్ధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, ప్రొఫెసర్ గంటా చక్రపాణి, వీక్షణం వేణుగోపాల్, పాశం యాదగిరి, జయరాజ్, హనుమాండ్లు, గురజాల రవీందర్ రావు, పిట్టల రవీందర్, ప్రొపెసర్ కాశిం, ప్రొఫెసర్ సి.ఎచ్. దినేష్ కుమార్, ప్రొపెసర్ సీతారామారావు, సి.విఠల్, శ్రీధర్ దేశ్ పాండే, ఎం. వేదకుమార్, అంబటి నాగ య్య, తిప్పర్తి యాదయ్యతో సహా అనేక మంది కవులు కళాకారులు, మేధావులు, ఉద్యమనేతలతో అనేక సభలు, సమావేశాలు, వ్యాసరచన పోటీలు, కరపత్రాలు, పుస్తకాలు, ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోఖోలు, నల్ల జెండాలతో నీరసన లాంటి ఎన్నో కార్యక్రమాలతో ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని విస్తృత పరచి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతంగా నడిపించి, అనేక మంది తెలంగాణ ఉద్యమ కారులను, కార్యకర్తలను, నాయకులను తయారు చేశారు. అనేక కులసంఘాలను, ఉద్యమ సంఘాలను ఐక్యం చేస్తూ తెలంగాణ ఉద్యమంతో పాటు సామాజిక ఉద్యమాల నిర్మాణానికి పూనుకున్నాడు. 32 కుల ప్రజాసంఘాలతో ఖమ్మం జిల్లాలో ఉమ్మడి కార్యాచరణను తెలంగాణ ఉద్యమంలో ప్రవేశపెట్టి నూతన ఉద్యమ వరవడిని సృష్టించాడు. ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ చరిత్రలో మైలు రాయిగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర తోలి అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2, 2015న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే మండల స్థాయి ఉత్తమ రచయిత అవార్డును జంపాల విశ్వకు ప్రధానం చేయబడింది. 2016 లో తెలంగాణ జేఏసీ నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీ సందర్భంగా జంపాల విశ్వను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి గార్ల పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకా ఖమ్మం జిల్లాలో ఇదే తోలి నిర్బంధం కావడంతో "తెలంగాణ లో తోలినిర్బంధం" గా చరిత్రకెక్కింది. **పదవులు:** 2001 నుండి 2004 వరకు తెలంగాణ స్టడీఫోరం ఖమ్మం జిల్లా కమిటీ ఆవిర్భావ అధ్యక్షులుగా, 2004 నుండి 2005 వరకు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటీ ఆవిర్భావ సభ్యుడిగా, 2005 నుండి 2012 వరకు తెలంగాణ తెలంగాణ విద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మూడు పర్యాయాలు, 2012 నుండి 2017 వరకు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా రెండు పర్యాయాలు, 2017 నుండి నేటివరకు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు కొరకు మరో తెలంగాణ ఉద్యమానికి సిద్ధమవుతున్నాడు. 2024 జూన్ 30 న వరంగల్ కేంద్రంగా "విశ్వ సమాజం" స్థాపించారు. **రచనలు:-** . నాతెలంగాణ 2. విశ్వ కవితల సంపుటి 3. త్యాగాల తోవలో తెలంగాణ 4. బయ్యారం ఉక్కు సంకల్పం 5. విద్యా- వైద్యం జాతీయాకరణ.**వ్యాసాలు:-** సీమాంధ్రుల ఉక్కు కుట్ర, ఇనుప ఖనిజ కేటాయింపు రాజ్యాంగ విరుద్ధం, బయ్యారం ఉక్కు సంకల్పం, ఖమ్మం జిల్లాలో లాట్రైట్ కుట్రలు, తిరుగుబాటు బావుటా, తెలంగాణ తొలిపొద్దు, ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి , ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రిని విస్మరించిన పాలకులు, తెరాస దుస్సాహసం, తెలంగాణ అవతరణ వెనుక అరవైఏళ్ల పోరాటం, బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు, చరిత్ర విస్మరించిన ఆదర్శ కమ్యూనిస్టు , పోరాటం అయన జీవన గమనం, తెరాస విద్యా వాగ్దాన భంగం, ప్రయివేట్ బడుల్లో ఆంధ్ర పాఠ్యాంశాలు, త్యాగాల తెలంగాణ, ఆర్థిక అచేతనంలోకి మంగళన్నలు, దొర గారి మూర్ఖత్వం, ఉక్కు పరిశ్రమ ఉత్తమటేనా, నాడు రాచరికం - నేడు నయా రాచరికం, నిజాం పాలన ఆకృత్యాలు - ప్రజా పోరాట ఘట్టాలు, కమ్యూనిస్టు యోధుడు జంపాల, ఆవిరైన ఆశలు - నెరవేరని ఆకాంక్షలు, ప్రజల ప్రాణాలకు పరిహారమేది, తెలంగాణ ఉద్యమ కాగడ మళ్లీ ఎత్తి పడుదాం, పోరాటాల పురిటిగడ్డ గార్ల, పంచభూతాలే సృష్టి మూలాలు. ప్రకృతే ప్రథమ గురువు, రైతన్నలు ఆహార సైనికులు, అడవి నుండి అసెంబ్లీకి!, మున్నేరు జలదోపిడి ఆపాలి, గిరిజన గుండెపై సాగుతున్న కాలువ .. అభివృద్ధా? విధ్వంసమా? రాజకీయ నినాదంగానే రైతు రాజ్యం, అమెరికా ఆయధ విషవలయంలో ప్రపంచం పధార్థమే యధార్థం ప్రకృతే నిజం, ' పేరుకు' పోయిన వివక్ష, గౌరవ ప్రదమైన అస్తిత్వం : అవమానకర ఇంటి పేర్ల నుండి విముక్తి ఎప్పుడు? మోడీ మార్క్ రాజకీయాలు... భారత్ పయనం ఎటు వైపు... బానిసత్వం వైపా...! స్వేచ్ఛ వైపా..! ఖాకీ అహంకారంపై... శ్రమ జీవి 'కత్తి' సాము, యుద్ధం ముగియలేదు.. రూపం మారుతుంది!వామపక్షాలన్నీ కలిస్తేనే గెలుపు, మున్నేరు గిరిజన గుండెపై తవ్విన గాయం, మున్నేరు పోరు వంద నినాధాల జానా హోరు, మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రాజ్యాంగ విరుద్ధం, మున్నేరు జలాల మళ్లింపు : గిరిజ గొంతుకపై 'లింక్' కత్తి!, జల కుట్రల్లో దారి మళ్లిన సీతారామా, 'విద్యా వైద్యం జాతీయాకరణ'తోనే సకల జనుల సమగ్రాభి వృద్ధి, జన చైతన్యంతోనే జవాబుదారీ పాలన, వైద్యం ఒక అనుభవం, విలువలు పాటించని విద్యా వైద్యా రంగాలు, సమరశీల పోరాట యోధుడు, మొక్కు 'బడి' పథకాలతో మొదటికే మోసం విధాన లోపం విద్యకు శాపం, కార్పోరేట్ విషయ వలయంలో విద్యా- వైద్యం, విద్యా ప్రమాణాలు మిథ్యా, తెలంగాణ సాహిత్య అకాడమీపై నకిలీల కన్ను!, అగ్ర రాజ్యానికి ఆయుద్ధమే ఆహారం- యుద్ధమే పెట్టుబడి మొదలైనవి. **ముఖ్యమైన కవితలు:-** సలాం చేద్దాం, వీరుని మరణం, రక్తపుటేరులై- శవాలగుట్టలై, దగాబడ్డ బిడ్డడా, చరిత్ర చెబుతున్న సత్యం, నిలువెల్ల గాయాలతో- తనువెల్ల కష్టాలతో, ఇకనైనా మేల్కొండి, నా తెలంగాణ, తెలంగాణ రైతన్న, చంద్రబాబు పరిపాలన, అయ్యయ్యో నా తెలంగాణ, తల్లి తెలంగాణకిక విముక్తి లేదా? సూర్యోదయం నుండి, ఓరుగల్లులో పోరు చేస్తూ, ఆకాంక్ష, స్నేహమేరా జీవితం, ఓ భారతీయుడా!, ఇవి లేకుంటే, మన స్నేహం, మా నెత్తుటి జోహార్లు, మన కోసం, కనుమరుగైన వాస్తవాలు, నేటి తెలంగాణ, అవినీతి పరులారా!, ఎప్పటికైనా తప్పదు శిక్ష, రేపటి కోసం, రాలిపోతవురో ఓ ముఖ్యమంత్రి, కారణమెవ్వరు?, అక్షరం, ప్రజాస్వామిక తెలంగాణ, నా ఊరు తెలంగాణ, అయ్యా బ్యాంక్ మేనేజర్, పల్లెకన్నీరు, సాధించిందేమిటి?, కోటిస్వప్నాల తెలంగాణ, బాగ్యనగరాన బడాయి పలుకులెలా?, ప్రజాస్వామిక తెలంగాణ, పాలు పవిత్రమేలా?, నాలో నువ్వెక్కడా?, ప్రాణం తీస్తుందిరో, ఢిల్లీని దున్నేస్తాం ఖబర్దార్, అనగనగా ఓ నియంత, గద్దరన్నకు విప్లవోద్యమ జోహార్లు, సహన సమర శీలి, నా దళిత బహుజనులు, మారాల్సింది మనమే తల్లులారా, లాంగ్ మార్చ్, రాజుకెప్పుడు చులకనే, పాలక పార్టీల పతనం, ఘర్షణ అనివార్యం, ప్రజాస్వామ్య తెలంగాణ సాధిద్దాం, ఏది అభివృద్ధి, జయహో సామాజిక తెలంగాణ, పాలక విష కౌగిలి, యుద్ధ వీరులం - మట్టిబిడ్డలం, సత్యం వదా - ధర్మం చరా, ఉదయిస్తున్న వాగ్దానాలు, కన్నీటి ధారల మున్నేటి తీరం, నీళ్ల ఊరి (ఇల్లందు గుండె గాయం సీతారామా), ప్రకృతితో పరిహాసం మొదలైనవి.